

## చేనేత వస్త్రాలపై జిఎస్టి ఎత్తివేయాలి

తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

7

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 13-9-2025 పేజీలు : 12

- గుంపులుగా కుక్కల స్వైర విహారం...
- బయటకు వెళ్లలేమంటున్నా గ్రామస్తులు...
- పట్టించుకోని సంబంధిత అధికారులు....!

రామడుగు,సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి) కుక్కలు బాబోయ్ అంటున్నా కూడా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 7లో...





# కుక్కలు బాబోయ్

# శుష్క ప్రియాలు.. శూన్య హస్తాలు..

- వరదా(హుజూరా) బాద్ పై రాజకీయాలు పరామర్శలకే పరిమితం ..
- పేరుకే పునరావస కేంద్రాలు...
- నాలాలపై అక్రమ నిర్మాణాలు... చోద్యం చూస్తున్న అధికారులు..



హుజూరాబాద్, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి : జోరుగా కురిసిన వర్షాలకు వరదలలో కాలనీలు మునిగిపోతే ప్రజా ప్రతినిధులు.. రాజకీయ నాయకులు పరిగెత్తుకు వచ్చి ఆదుకునే ప్రయత్నాలు చేస్తారు. చేతనైన సాయం అక్కడికక్కడే అందిస్తారు... కానీ హుజూరాబాద్?లో మాత్రం వీరి తీరు విచిత్రంగా ఉంది...వరదలు వచ్చాయనగానే ఆరాంగా అక్కడికి చేరుకుంటారు.

మిగతా 8లో...

## యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

- రాస్తారోకో నిర్వహించిన రైతులు..
- మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

మిగతా 8లో...

# రాష్ట్ర ఉపాధ్యక్షుడికి బిజెపి శ్రేణుల ఘనస్వాగతం



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్12:** ఇటీవల ప్రకటించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చోటు దక్కించుకొని మొదటిసారి పెద్దపల్లికి విచ్చేసిన ఏరబెల్లి రఘునాథరావుకి బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. శుక్రవారం కమాన్ చౌరస్తా వద్దకు చేరుకున్న ఆయనకు పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో కృషి చేశారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్రప్రభుత్వం సాధించిన విజయాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో రఘునాథరావు విజయం సాధించారని పేర్కొన్నారు. మంచిర్యాల అసెంబ్లీకి జరిగిన ఎన్నికలో ఓట్లశాతం గణనీయంగా పెరగడంలో రఘునాథరావు పాత్ర అత్యంత గొప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, శిలారపు పర్వతాలు, పోల్సాని సంపతరావు, కారంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్ కుమార్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరన్, పట్టణ ప్రధానకార్యదర్శి గుర్ల సతీష్, బోలవేన సురేందర్, మండల ప్రధానకార్యదర్శి ఉమేష్, గాదాసు సతీష్, పడాల శ్రీనివాస్, గుర్రాల రాజేశం, కుశనవేణి మధుకర్, పూదరి హరీష్, బొడ్డుపల్లి కుమార్, కుక్క అంజి, పోగుల రాజు, పాంపాటి శ్రీకాంత్, పూరెల్ల రాజేశం, మోసంపల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లి క్వారీల్లో బాంబు బ్లాస్టింగ్ పై రైతుల ఆగ్రహం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 12:** పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ పరిసరాల్లో క్వారీల్లో జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు రోడ్డుపైకి వచ్చి రాస్తారోకోకు పాల్పడ్డారు. క్వారీల్లో నిరంతరంగా జరుగుతున్న పేలుళ్ల కారణంగా భూమి కంపిస్తున్నట్లు అనిపిస్తోందని, పంటలు తీవ్ర నష్టానికి గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూకంపాల్లా దద్దరిల్లుతున్న శబ్దాలు, గాలిలో వ్యాపిస్తున్న దుమ్ము కారణంగా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆరోపించారు. "రోజూ బాంబులు పేలుతూనే ఉన్నాయి. పొలాల్లో పంటలు నిలబడలేని స్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఎలా బతకాలి?" అంటూ ఆందోళనకారులు ప్రశ్నించారు. ఇప్పటికే పలుమార్లు అధికారులను సమస్యపై అప్రమత్తం చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రైతులు తీవ్రంగా తప్పుబట్టారు. పరిష్కారం లేని నేపథ్యంలో రోడ్డుపైకి వచ్చామని, ఇకపై తమ ఆవేదనను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా పంటలు నాశనం అయ్యాయని, రైతులకు తక్షణమే పరిహారం చెల్లించడంతో పాటు బాంబ్ బ్లాస్టింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఘటనాస్థలికిచేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రైతుల సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# లాభాల బాటలో ఆయిల్ ఫామ్ తోట



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 12)** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాజన్నపేట గ్రామానికి చెందిన రైతు పాతూరి భూపాల్ రెడ్డి మరి కొంతమంది రైతులు కలిసి 9 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను గత నాలుగు సంవత్సరాల క్రితం ఖమ్మం జిల్లా అశ్వరావుపేటలో సాగు దిగుబడిది మెలకువలు తెలుసుకొని పరిశీలించి .ఉద్యానవాన సంస్థ ఆధ్వర్యంలో సాగు చేయించడం జరిగింది. నాలుగు సంవత్సరాల తరువాత దిగుబడి రావడము సంతోషాన్నిచ్చిందని రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు .మొదటి దిగుబడి కింద ఒక టన్ను నుంచి ఒకటిన్నర టన్నుల వరకు వస్తుందని అన్నారు. ఈ సంవత్సరము అధిక దిగుబడి నిచ్చిందని రైతు తెలిపాడు .నిరంతరము ఆయిల్ ఫామ్ గెలలు వస్తూ ఉంటాయి.ప్రతి పక్షం రోజులకు ఒకసారి గెలలు కోయడం జరుగుతుందని రాను రాను రెండు టన్నుల నుంచి ఆరు టన్నుల వరకు దిగుబడి పెరుగుతుందని, సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఆయిల్ ఫామ్ తోటలకు అనుకూలమని ప్రతి హెక్టార్లో 143 మొక్కలు కలిగి ఉండే విధంగా మొక్కలు పెంచుకోవచ్చునని దీని నీటి ప్రతి చెట్టుకు 150 నుంచి 200 లీటర్ల వరకు నీరు అవసరం ఉంటుందని దీని దిగుబడి 20 నుంచి 29 టన్నుల వరకు వస్తుందని ప్రారంభ పెట్టుబడి 25 వేల నుంచి 30 వేల వరకు ఉంటుందని ప్రభుత్వము ఐదు సంవత్సరాల వరకు సబ్సిడీని అందిస్తుందని దీనిద్వారా ప్రతి ఎకరానికి ఒకటి నుంచి రెండు లక్షల ఆదాయాన్ని సంపాదించుకోవచ్చునాన్ని అంతర్ పంట సాగును కూడా చేయవచ్చునని ఉద్యానవన శాఖ వారు తెలిపారు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఎకరానికి 1,75,000 వరకు ఖర్చు చేయడం జరిగిందని నాలుగేళ్ల తర్వాత తన కృషికి ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు .మండలంలో మొదటిసారిగా తన వ్యవసాయ క్షేత్రం నుండి ఆయిల్ ఫామ్ చేసి గెలలు వేసిన లారీ తరలించడం ఉద్యానవన శాఖ వారు ఆయన అభినందించారు.

### వ్యవసాయ అధికారుల సూచన

# మేరకే ఎరువులు వినియోగించండి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కోనరావుపేట మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల పరిశీలన**



రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 12 (ప్రజా జ్యోతి) యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు.మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## శివకేశవ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబరు 12 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో సెప్టెంబరు 22,23,24,తేదీలలో జరిగే శివాకేశవుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని శివ కేశవ ఆలయం భక్తబృందం రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, రామ్మోహన్ రావు గారికి. ఆహ్వాన పత్రిక అందజేశారు

## హాస్టల్స్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -12:** జిల్లాలోని హాస్టల్స్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నమోదు చేసుకున్న విద్యార్థుల హాజరు పూర్తి స్థాయిలో ఉండేలా రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు స్టడీ అవర్స్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.వాన కాలం నేపథ్యంలో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, గురుకులాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్సి అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టాటా బిల్డింగ్ ఇండియా వారిచే వ్యాసరచన పోటీలు



**జమ్మికుంట, సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా వారిచే పాఠశాలలోని విద్యార్థులకు “స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు” అనే అంశంపై శుక్రవారం వ్యాసరచన పోటీని నిర్వహించారు. వ్యాసరచన పోటీలో పాఠశాల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో టి. సూర్య తేజ ద్వితీయ స్థానంలో పి. భరత్ చంద్ర తృతీయ స్థానంలో సాత్విక విజయం సాధించిగా సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం. రచన 9వ తరగతి, ద్వితీయ స్థానం ఎం. సహస్ర 9వ తరగతి, తృతీయ స్థానం ఈ. అభిరామ్ పదవ తరగతి బహుమతులు పొందారని ప్రధానోపాధ్యాయులు నస్మీన్ తెలిపారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నస్మీన్ ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, డి. ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయండి

**రిటైర్డ్ ఐఎస్ అధికారి టి. చిరంజీవులు..**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సూర్యనగర్ ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా గల పద్మశాలి భవన్ లో 14 సెప్టెంబర్ ఆదివారం నాడు ఉదయం 10గంటల నుండి బీసీ మేధావుల సదస్సు నిర్వహిస్తున్నాము అని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. బీసీ లకు రావాల్సిన హిస్సా,ఇజ్జత్, హుకుమత్ అనగా బీసీ లకు వారి జనాభ ప్రాతిపదికన ఆర్థిక వాటా బీసీ లకు సమాజంలో ఆత్మ గౌరవం బీసీ లకు రాజ్యాధికారం అనే ముఖ్యమైన 3అంశాల మీద రిటైర్డ్ ఐఎస్ అధికారి టి. చిరంజీవులు దిశ నిర్దేశం మన కరీంనగర్ నుండి చేయనున్నారు. ఇట్టి బీసీ రాజ్యాధికార సాధన కై నిర్వహిస్తున్న సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల నుండి బీసీ మేధావులు, విద్య వేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, కవులు, రచయితలు, కళాకారులు, వివిధ బీసీ సంఘాల నేతలు మరియు బీసీ నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి ప్రతీ ఒక్క బీసీ హాజరు కావలన్నారు.

## ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో సంఘ చిట్టి ఏర్పాటు

**గంభీరావుపేట్ (ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట్ ముదిరాజ్ మండల సంఘం చిట్టి దేశాయిపేట గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం మండల క్యాషియర్ తోక దేవదాస్ ఆధ్వర్యంలో దేశాయిపేట ముదిరాజ్ సభ్యులు అందరూ కలిసి జిల్లా ఉపాధ్యక్షుడు శివంది దేవేందర్ కు జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్ కు మండల గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి నరసింహులు గారికి సన్మానం చేయడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షుడు తోక కొమురయ్య రామచంద్రం సాగర్ నాగరాజు రాజు సాయి కృష్ణ శ్రీకాంత్ నరసింహులు శ్రీనివాస్ అందరూ హాజరయ్యారు.

# మండలంలో భారీ వర్షం నిండుకుండల మారిన చెరువులు కుంటలు

**సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి వరద నీరు**

**పొంగిపొర్లుతున్న ఎల్లమ్మ వాగు,మోయతుమ్మెద వాగు**

**చిగురుమామిడి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు కుంటలు నిండి నిండుకుండలను తలపిస్తున్నాయి.దాదాపు రెండు గంటల పాటు ఏకదాటిగా కుండపోత వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.రాత్రి కురిసిన భారీ వర్షానికి సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి వరద నీరు చేరింది.ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు తెల్లవారు ఆలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలోకి వరద నీరు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్వామివారి భక్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఇందుర్తి నుండి కోహెడ కు వెళ్లే బ్రిడ్జి వద్ద ఎల్లమ్మ వాగు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎల్లమ్మ వాగు వద్ద హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని మంత్రి పొన్న ప్రభాకర్ ను చిగురుమామిడి కోహెడ మండలాల ప్రజలు వేడుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వరదలు రావడం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రేకొండ గ్రామంలో విలాసాగరం అంజయ్య,కొత్తపల్లి అనిల్,బాపు సుధాకర్,కాసర్ల సంపత్,దొనపాటి



సమ్మిరెడ్డి వ్యవసాయ పొలాల వద్ద కెనాల్ తెగిపోవడంతో పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రామంచ గ్రామంలో దర్గా వద్ద పెద్ద ఎత్తున వరద పొంగిపొర్లుతుండడంతో అటుగా వెళ్లే రైతులు ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మించాలని గుంటి ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. పలు గ్రామాల్లో వరద ఉధృతికి కొంతమేర పంటలు నష్టపోయినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉండకపోతే వర్షంతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# టీవీ ముఖి భారత్ అభియాన్ ప్రోగ్రాం బండ లింగంపల్లిలో..




**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి(సెప్టెంబర్ 12)**
ఎల్లారెడ్డిపేట మండల మండలం బండ లింగంపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో టీ బి ముఖి భారత్ అభియాన్ ప్రోగ్రామ్ను నిర్వహించి ఇందులో టీ బి, షుగర్ ,క్యాన్సర్ ,బీపీ ,దీర్ఘకాలిక వ్యాధులకు కొరకు అవగాహన కల్పించి సమగ్ర వ్యాధి నివారణ పరీక్షల నిర్వహించారు.పొగాకు ఉత్పత్తులను వాడకం ద్వారా ప్రతి మనిషికి వస్తుందని ,పొగాకు పదార్థాలకు దూరంగా ఉండాలని టీవీ సూపర్వైజర్ మహిపాల్ పేర్కొన్నారు .ఇందులో 145 మంది పైగా టీవీ స్కానింగ్ టెస్ట్, లు 26 మందికి అనుమానితులను సేకరించినైనది .ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సారీ అంజుమ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పైన ప్రజలకు అవగాహన కల్పించారు.ఆరోగ్యపై శ్రద్ధ వహించాలని ఆమె అక్కడికి సదస్సులో విజ్ఞప్తి చేశారు .పొగాకు వాడకం ద్వారా టిబి ఎక్కువ వచ్చే అవకాశాలు ఉంటాయి.కాబట్టి పొగాకు నమలడం గాని ,స్వీకరించడం గాని ,చేయరాదని ఆమె కోరారు .ఇందులో రక్త నమూనాలను తెమడ పరీక్షలు స్వీకరించి 15 మందికి ఎక్స్రేకి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కు రిఫేర్ చేస్తామని తెలిపారు.క్షయ వ్యాధి నిర్ధారణమైన వారిలో ఆరు నెలల పాటు ఉచితంగా మందులు సరఫరా చేస్తామని ,వారు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండడానికి నెలకు ?1000 ప్రోత్సాహక పౌష్టికాహార కోసం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ బి సూపర్వైజర్ మహిపాల్ ,పద్మ ,రేవతి, ఏఎన్ఎంలు కమలా భారతి ,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ అధికారులపై

# తగిన చర్యలు తీసుకోవాలి

**- భక్తుల పట్ల సభ్య ప్రవర్తన - దేవుడి సొమ్ము స్వాహా**

**గోదావరిఖని , సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
అక్రమాలకు పాల్పడుతూదేవుని సొమ్ము కాజేస్తున్న కోదండ రామాలయం ఈవోతో పాటు జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ పై తగిన చర్యలు తీసుకోవాలని గోదావరిఖని ఎల్బీనగర్ కు చెందిన మామిడి కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.తాను 21 సిఏళ్ల నుంచి వరుసగా అయ్యప్పదీక్ష స్వీకరిస్తున్నానని,దీక్ష కాలంలో తాను నిత్యంశ్రీ కోదండరామాలయంలో పూజలు నిర్వహిస్తున్నానని,దీక్ష కాలం అనంతరం కూడా దైవదర్శనం కోసం నిత్యం వెళ్ళుతున్నానని,భక్తులందరి ముందు జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ తనను దూషిస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని,జూనియర్ అసిస్టెంట్ కార్యనిర్వహణ అధికారి వారి విధులను సక్రమంగా నిర్వహించకుండ ఇద్దరు ఒకటై దేవాలయానికి రావాల్సిన ఆదాయాన్ని అక్రమంగా వారి బ్యాంకు ఖాతాలలో బదిలీ చేసుకొంటున్నారని ఆరోపించారు.పండుగలకు,వార్షిక ఉత్సవాలకు దాతల ద్వారా సేకరించిన నిధుల ద్వారా దేవాలయం పనులను చేయించి,వారు చేపించినట్లు చూపి ఆ డబ్బును ఇద్దరి తీసుకుంటున్నారని విమర్శించారు.డబ్బులు ఇచ్చిన వారికి ప్రత్యేక దర్శనం,గౌరవంగా చూస్తున్నారని,డబ్బులు ఇవ్వని భక్తులను చిన్నచూపు చూస్తు దైవదర్శనం చేయకుండ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్డుకోవలసిన ఈ ఓ జూనియర్ అసిస్టెంట్ కు సహకరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.దర్శనం కోసం వస్తున్న మహిళా భక్తుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వారిని అవమానిస్తున్నారని,ఇద్దరి పైఖరి వల్ల ఆలయ ప్రతిష్ట,ఆర్థిక లావాదేవీలు రెండు రకాల నష్టం వాటిల్లుతుందని వాపోయారు.ఇప్పటికైనా దేవాదాయ శాఖ కమిషనర్ గాని సంబంధిత ఇతర అధికారులు గానీ స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని,జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, కార్యనిర్వహణ వారిపై చర్యలు తీసుకావాలని,దేవాలయాన్ని సంరక్షించి భక్తులకు ఎలాంటి అన్యాయం చూడాలని విజ్ఞప్తి చేశారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి పట్టివేత

**గంజాయి పండించిన, తరలించినా, అమ్మిన సేవించిన వారి పైన కఠిన చర్యలు తప్పవు-**

**పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి),సెప్టెంబర్ 12:** పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రమంగా గంజాయిని తరలిస్తున్న నిందితులను అదుపులోకి చేసుకున్నట్లు పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల కేసు, అరెస్ట్ వివరాలను వెల్లడించారు.

**పట్టుబడిన నిందితుని వివరాలు:-**

ఏ 1. కంసాని అరుణ్ తండ్రి పేరు రవి వయసు 20 సంవత్సరాలు కులం దొమ్మర వృత్తి హమాలి నివాసం సుభాష్ నగర్ హుస్నాబాద్ గ్రామం

**పరారిలో ఉన్న నిందితులు:**

ఏ 2. బొల్లెద్దు మహేందర్ తండ్రి రమేష్, 24 సంవత్సరాలు, ఎస్సీ మాల, వృత్తి ప్రైవేట్ ట్రావెల్స్, అడ్రస్ 4-62, 21%ూ×ు%, రొంపైడ్, బద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు,

ఈ3. చీమల ఆకాష్ తండ్రి బాబు రావు, 19 సంవత్సరాలు, ఎస్టీ కోయ, వృత్తి డ్రైవర్, బద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అడ్రస్ ఇల్లందు ,

స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు.. 4.098 కిలోల ఎందు గంజాయి, దాని విలువ రు. 2,04,000 /- .ఒక కార్

ఒక మొబైల్ ఫోన్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్, పెద్దపల్లి సబ్ డివిజన్, సుల్తానాబాద్ సర్కిల్ లో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గ రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీసీపీ పెద్దపల్లి పి. కరుణాకర్ ఆద్వర్యం లో, ఎసీపీ పెద్దపల్లి శ్రీ జి.కృష్ణ, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, సుల్తానాబాద్ జి. సుబ్బారెడ్డి గ పర్యవేక్షణ లో తేది 12-09-2025, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్, పెద్దపల్లి సబ్ డివిజన్, సుల్తానాబాద్ సర్కిల్ లో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పొత్కపల్లి గ్రామ శివారులో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ ముందు ఎస్సై పోత్కపల్లి దీకొండ రమేష్ వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా ఒక కారు లో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనబడగా మమ్మల్ని చూసి ఆ కారు లో ఉన్న వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకోని అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా వారు గంజాయి అమ్మడానికి వచ్చినట్టు తెలియ చేయగా అతన్ని వద్ద ఉన్న గంజాయిని చూపించగా అది 4.098 కిలోల ఎందు గంజాయి గా ఉంది, అట్టి గంజాయిని మరియు ఒక కార్, ఒక మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని నిందితుని పై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

**వివరాల్లోకి వెళ్తే...**

కంసాని అరుణ్ తండ్రి రవి, 20 సం,, దొమ్మర కులం, డ్రైవర్ మరియు టైల్స్ వర్కర్ అడ్రస్ హుస్నాబాద్, సిద్దిపేట జిల్లా. మరియు నేను కారు డ్రైవర్ గ పని చేస్తున్నాడు అదేవిధంగా టైల్స్ వర్క్ చేస్తాడు , గంజాయి తాగడానికి బానిస అయ్యి మరియు అట్టి గంజాయి ని అమ్ముకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నాను డ్రైవర్ అండ్ టైల్స్ వర్క్ చేస్తే వచ్చే డబ్బులు సరిపోక ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే చెడు ఉద్దేశ్యం తో నేను గంజాయి అమ్ముకుని త్వరలో ఎక్కువగా సంపాదించు కోవాలని నిర్ణయించుకొని ఆ క్రమం లో నిందితునికి కార్ డ్రైవింగ్ లో బోలెద్దు మహేందర్ తండ్రి రమేష్, 24సం, ఎస్సీ మాల, అడ్రస్ ఇల్లందు, బద్రాద్రి కోతగుడెం జిల్లా, చీమల ఆకాష్ తండ్రి బాబు రావు, 19 సం , ఎస్టీ కోయ అడ్రస్ ఇల్లందు, బద్రాద్రి కోతగుడెం జిల్లా, లు పరిచయం అయ్యారు వారు ఓడిస్సా రాష్ట్రము లోని గుర్తు తెలియని వ్యక్తి దగ్గర నుంచి గంజాయి ని తక్కువ ధరకు కొనుక్కుని వచ్చి బయట ఎక్కువ ధరకు అమ్ముకుంటారు, అట్టి పరిచయం తో నిందితుడు కూడా వారితో కలిసి అప్పుడప్పుడు గంజాయి స్మోక్ చేస్తూ వారితో పాటు గంజాయిని అమ్మే వాణ్ణి, తర్వాత నేను కూడా నా సొంతంగా గంజాయిని కొని ఆ కొనుగోలు చేసిన గంజాయి ని బయట అమ్ముకుంటే ఎక్కువ లాభం తో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనుకోని, మహేందర్ మరియు ఆకాష్ ల దగ్గర గంజాయిని కొని హుస్నాబాద్, కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి, సుల్తనాబాద్, ఓదేల ప్రాంతాలలో కాలేజీ విద్యార్తులు, అవసరం ఐన వ్యక్తులకి కిలో కి 50,000/- చొప్పున అమ్ముకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నాడు. అదేవిధంగా ఇంకా బయట ఎక్కువ గంజాయిని అమ్ముకుంటే ఎక్కువ లాభం వస్తుందని, మహేందర్, ఆకాష్ ల దగ్గర ఇల్లందు లో 5 కిలోల గంజాయి ని 40,000/- రూపాయలకు (ఒక కిలోకి 8,000/-) కొని హుస్నాబాద్ కి మా యొక్క ఎర్టిగా కారు నేనవర్ టైస్-36-క్యూ-3071 లో కొనుగోలు చేసిన గంజాయితో ఎవరికీ దొరకకుండ హుస్నాబాద్ కి వచ్చినాడు, కొన్న గంజాయిని కొంత హుస్నాబాద్ తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలో గుర్తుతెలియని వ్యక్తులకు అమ్ముకున్నాను, మిగిలిన గంజాయిని బయట ఓదెల, పెద్దపల్లి మరియు చుట్టూ ప్రాంతాలలో అమ్ముకున్ధమనుకొని వస్తుండగా పోలీస్ వారు ఇక్కడ పట్టుకున్నారు. పోత్కపల్లి పోలీస్ వారు కారు డిక్కీలో ఉన్న గంజాయిని మరియు నేరానికి ఉపయోగించిన ఎర్టిగా కార్ ను మరియు గంజాయి అమ్మడానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్ లను స్వాదినపర్చుకున్నారు. అక్రమ రవాణా చేస్తున్న గంజాయి, నిందితున్ని పట్టుకున్న సుబ్బా రెడ్డి, సీఐ సుల్తానాబాద్, ఎసఐ దీకొండ రమేష్ గారు సిబ్బంది అయిన ఏఎస్ఐ రత్నాకర్, పిసి రాజు యాదవ్, హరీష్, రాము, శివశంకర్, రాజేందర్, రాజు,రమేష్, లను ఏసీపీ గజ్జి కృష్ణ అభినదించారు.

# 'మినీ సరస్ ఫెయిర్" ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి)**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 18 వరకు అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో "మినీ సరస్ ఫెయిర్ 2025" నిర్వహిస్తున్నారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన చేనేత, హస్తకళల, ఆహార ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తూ విక్రయించనున్నారు. ఈ ఫెయిర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలు ప్రదర్శించిన పలు హస్త కళా వస్తువులను, చేనేత వస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ స్వరూప రాణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి:** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కరీంనగర్ త్రి టౌన్ పోలీసులు కనిపెట్టి శుక్రవారం బాధితునికి అప్పగించారు,ఈ సందర్భంగా కరీంనగర్ త్రి టౌన్ సీఐ జి.జాన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 20న గొర్క కార్తీక్ అనే వ్యక్తి తన స్మార్ట్ ఫోనును కరీంనగర్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖార్కానగడ్డ లో పోగొట్టుకున్నాడు.కార్తీక్ త్రి టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేయగా అట్టి ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా కనుక్కొని రికవరీ చేయడం జరిగిందన్నారు.రికవరీ అయిన ఫోన్ ను ఫిర్యాదుదారుడు అయిన గోర్క కార్తీక్ కు శుక్రవారం అప్పగించడం జరిగిందన్నారు,ఇట్టి ఫోను రికవరీ చేయడంలో కృషిచేసిన కానిస్టేబుల్ ను సిఐ జి.జాన్ రెడ్డి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ రూరల్,సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి:** కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత సహకారంతో బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందుతున్న సౌకర్యాలను, సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో రాణించి సొంత కాళ్లపై నిలబడాలని సూచించారు. పదిమందికి సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎలాంటి సహకారమైనా అందిస్తామని, పట్టుదలతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దాత మేడి నగేష్ ను అభినందించారు.పాఠశాలలకు పంపిణీ చేసిన గోడ గడియారాల్లో సూచించిన 12అంశాలను తెలిపే విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్,ఎంఈఓ ఆనందం,ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

**అన్ని వేళలా అండగా ఉంటా**

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 12: (ప్రజాజ్యోతి)**



తంగళ్లపల్లి మండలం వేణుగోపాల్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పీసు మల్లారెడ్డి కుమారుడు, సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు,ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూస్తామని. పిల్లల చదువులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. మృతుడి భార్యకు ఉపాధి అవకాశమొచ్చేలా నా వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చిన కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, సిరిసిల్ల ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ నర్సింగం గౌడ్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లింగాల భూపతి, ఏఎంసి డైరెక్టర్లు బాలు, పర్శురాములు, కాంగ్రెస్ నేతలు బైరినేని రాము, పొన్నం లక్ష్మణ్ గౌడ్, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు జీతాలు ఇవ్వకుంటే దసరా పండుగ పూట పస్తులే...

**గ్రామపంచాయతీ సిబ్బంది గోడు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు ప్రభుత్వం జీతాలు మంజూరు చేయకుంటే దసరా పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి ఉందని గ్రామపంచాయతీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కి కొంతమందికి మూడు నెలలు మరి కొంతమందికి ఐదు నెలల పాటు జీతాలు ఇవ్వలేదు ఇదే పని నమ్ముకొని గ్రామాలను శుభ్రం చేసే మాకు ఇన్ని నెలలు జీతాలు పెండింగ్ పెట్టడంతో అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నామని కనీసం అప్పు చేద్దామన్న ఎవరిచే పరిస్థితి లేదని ఇబ్బంది వాపోతున్నారు గ్రామాల్లో అన్ని కార్యక్రమాలలో పనులు చేస్తూ గ్రామాలను శుభ్రంగా ఉంచే మాకు ప్రభుత్వం ఇచ్చేటి కకో జీతాలు అయినా నెలల తరబడి ఆపడం సరికాదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు చేసి మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది కోరుతున్నారు.

## ఆర్ఎస్‌కు షాక్ కాంగ్రెస్‌కు జోష్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ నర్సయ్య**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కొనరావుపేట: సెప్టెంబర్.12(ప్రజాజ్యోతి)**





కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ ఛైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య,వట్టిమల్ల మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఫ్యాక్స్ ఛైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడని వారి నాయకత్వంలో పని చేస్తూ ముందుకు పోతామన్నారు.

## చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చేనేత ప్రదర్శన

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్, 12, (ప్రజాజ్యోతి)**

చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చేనేత ప్రదర్శన, అమ్మకం కోర్టు చౌరస్తాలోని రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు ఆదరణ ఎప్పటికీ తగ్గదని అన్నారు. చేనేత కళాకారుల నైపుణ్యం ఇక్కడ ప్రదర్శించిన వస్త్రాల్లో కనిపిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పలు స్టాళ్లను సందర్శించి చేనేత వస్త్రాలను పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.



## నేపాల్ ప్రభుత్వం ఆంక్షలు పెడితే ఏం జరుగుతుందో గమనించాలే

- మంథనిలో నేపాల్ పరిస్థితి పునరావృతం కాకుండా పోలీసులు మారాలి
- పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది రాజ్యాంగమని గుర్తించాలి
- ఓట్లు వేసి పదవులిచ్చిన ప్రజలకు ఒక్క శాతం పనిచేయని మంథని ఎమ్మెల్యే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):**

నేపాల్‌లో యువత మా ఆకలి తీర్చాలని ఆలోచన చేయడం లేదని, మా ఆశీస్సులతో విలాసాలు గడుపుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ప్రభుత్వం ఆంక్షలు పెడితే అక్కడ ఎలాంటి పరిస్థితులను ప్రభుత్వం ఎదుర్కొంటుందో మనం చూస్తున్నామని, అలాంటి పరిస్థితి మంథనిలో పునరావృతకాకుండా పోలీసులు, ప్రభుత్వం, ముఖ్యంగా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతున్నాయని, దుద్దిళ్ల కుటుంబానికి ఎప్పుడు పదవులు వస్తే అప్పుడు వాళ్ల నిజస్వరూపాలను చూపించడం పరిపాటిగా మారిందన్నారు. దుద్దిళ్ల కుటుంబానికి వత్తాసు పలికే పోలీసులను రాజకీయ పార్టీలను, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించే హక్కు ఉందని హైకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో మంథని నియోజకవర్గంలో పోలీసులు మారక పోతే మంథని నుంచే ప్రళయం మొదలు అవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21నెలలు గడుస్తున్నా 420హామీల కు మానీఫెస్టో కమిటి ఛైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే యూత్, మహిళా రైతు డిక్లరేషన్‌ల గురించి ఆలోచన చేయడం లేదని, వృద్ధులు వికలాంగులు పించన్ పెంపు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అయితే సోషల్ మీడియా విషయంలో పోలీసులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తోందని, ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదు చేశారన్నారు.మంథని నియోజకవర్గాన్ని సింహబాగం మంథని ఎమ్మెల్యే ఆయన తండ్రి పాలించారని, ప్రస్తుతం 21నెలలు గడిచినా ఈ ప్రాంతంలో 21 కార్యక్రమాలు చేయలేదని, 21మందికి ఉద్యోగాలు ఇప్పించలేదని విమర్శించారు. అయితే సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు పెడుతున్నారని, నల్లబాలు అలియాస్ శశిధర్ అనే వ్యక్తి ప్రభుత్వంపై కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి చీడపురుగులాంటిదని వ్యాఖ్యానిస్తే అతనిపై కేసులు పెట్టి అరాచకం చేసిండ్లని తెలిపారు. ఈ విషయంలో హైకోర్డు ఆ కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని, తొమ్మిది రాష్ట్రాల్లో కేసులను పరిశీలిస్తే కేసులన్నీ కానిస్టేబుళ్లు ఎఫ్ఐఆర్ చేస్తున్నారని తేలిందని ఇది అవమానకరమని హైకోర్డు వెల్లడించిందన్నారు. అంతేకాకుండా ఎవరిమీదనైతే ఆరోపణలు చేస్తరో ఆ వ్యక్తి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు. హైకోర్డు తీర్పు వెలువరించిన క్రమంలో మంథని పోలీసుల్లో మార్పు రావాలన్నారు. భారత రాజ్యాంగం మాత్రమే మీకు ఉద్యోగాలు ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు లు మీకు ఉద్యోగాలు ఇవ్వలేదని విషయాన్ని గుర్తించాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆనాడు గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు కాంగ్రెస్ పార్టీ ఆస్తులు, భూములు చదువు ఉన్నవాళ్లకే ఓటు హక్కు ఇచ్చేదన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే వాళ్లకు ఒక్కశాతం కూడా మంథని ఎమ్మెల్యే పని చేయలేదని ఆయన విమర్శించారు. నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తే మంచి పదవులు వస్తాయే కానీ పోలీసులు జైలుకు పోతే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడుతాయనే విషయాన్ని గమనించాలన్నారు. పోలీసులు జైలుకు పోతే ఎమ్మెల్యే ఆయన సోదరుడు వచ్చి కాపాడరన్నారు. ఈనాడు యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారని, యూరియా బస్తాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను గోసపెడుతున్న దుద్దిళ్లపై కేసు పెట్టాలన్నారు. ఆనాడు ఆడవాళ్ల మీటింగ్‌లకు పోయి బెల్ట్‌షాపులు బంద్ చేయిస్తం, రూ. 5 వందలు బోనస్ ఇస్తమని, అవసరమైతే సోనియమ్మ దగ్గరకు పోతామని గొప్పలు చెప్పుకున్నారని, వాటిని అమలు చేయడంపై దృష్టిపెట్టాలని హితవు పలికారు.

## నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ సతీష్ అరెస్ట్

**బాధితుల నుండి రూ.1.20 కోట్లు వసూలు**




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి:**

క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.కరీంనగర్ రూరల్ సిఐ ఏ. నిరంజన్ రెడ్డి,సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11, 2025న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను 'మెటా ఫండ్ క్రిప్టో' అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ స్కీమ్‌లో రూ.50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మబలికాడు.సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత (2024)సంవత్సరం జూన్ నెలలో రూ.15 లక్షలను సతీష్‌కు ఇచ్చాడు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత (2024)సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం రూ.1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపారు.సతీష్ ను డబ్బులు అడిగినప్పుడు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్ఐలు నరేష్, తిరుపతి సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు.సతీష్‌ను కోర్టుకు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. కేసును త్వరగా చేధించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# హైకోర్టు న్యాయమూర్తికి వినతి పత్రం



**జమ్మికుంట,సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలో ప్రథమ శ్రేణి జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు సహా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నెలకొల్పాలని హైకోర్టు న్యాయమూర్తి, కరీంనగర్ జిల్లా పోర్టు పోలియో ఇన్చార్జి జడ్జి తుకారం జికి హైకోర్టు లో చాంబర్లో జమ్మికుంట న్యాయవాదులు కలిసి మెమోరండం అందించారు. జమ్మికుంట ఇల్లంతకుంట, వీణవంక మండలలో దాదాపు 5000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని తెలుపుతూ, ఈ ప్రాంతవాసులు హుజురాబాద్ వరకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు రాజకీయ నాయకులు మేధావులు సామాజిక వ్యక్తులు, అందరూ ఇక్కడ జమ్మికుంటలో కోర్టు నెలకొల్పాలని ఆశిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ,ములుగూరి సదయ్య, బార్ అసోసియేషన్ హుజురాబాద్ వైస్ ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్, రావికంటి మధుబాబు, గుండ వరప్రసాద్, గూడెపు వంశీకృష్ణ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజేష్, బత్తుల రాజేష్, అబ్బరవేణి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి** జగిత్యాల పట్టణంలోని 25 , 26 వార్డులలో రోడ్డు మరమ్మత్తుల పనులను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.రోడ్డు మధ్యలో ఉన్న 2 గుడిసెలు అడ్డుగా ఉన్నాయి.ఆ భూమి వారికి 2 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు ఇస్తే ఆ యజమానులు ఆ భూమి రోడ్ కి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని అధికారులకు తెలిపారు.ఆ ప్రాంతంలో రోడ్ వేసినట్టు అయితే ఆప్రాంత ప్రజలు పరిసర ప్రాంతాలకు నిజామాబాద్ వెళ్లే దారికి అనుకూలంగా ఉంటుంది అని అధికారులకు సూచించారు. వెంటనే వారికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయించి రోడ్ పనులను ప్రారంభించాలని ఈ విషయం కలెక్టర్ తో మాట్లాడుతాను అని అధికారులకు సూచించారు.రోడ్ పనులతో పాటు కరెంట్ పోల్స్ డ్రైనేజి పనులు ప్రదనాంగా టియుఎఫ్ఐడిసి నిధులతో పనులను చేయించాలని అధికారులకు సూచించారు. రోడ్ 60 ఫీట్లకు ఉంది 30 ఫిట్లు రోడ్ వేస్తున్నారు కానీ 60 ఫీట్ల లోపాలకు ఎంక్రోచ్ అయి నిర్మాణం చేస్తున్నారు మీరు ఒక్కసారి పరిశీలించి 60 ఫీట్లకు మార్క్ అవుట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు శ్రీ వాగ్దేవి హై స్కూల్ విద్యార్థులు



**మల్యాల ,సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి:** జాతీయస్థాయి క్రీడా పోటీలకు తమ విద్యార్థులు ఎంపికైనట్లు శ్రీ వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ పోకల నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లా 8 ఇంక్లైన్ కాలనీలోని ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో జరిగినటువంటి మూడవ జూనియర్ డాడ్జ్ బాల్ నేషనల్ సెలక్షన్ ట్రయల్స్ లో వాగ్దేవి స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఇట్టి క్రీడ పోటీలలో కే సహస్ర , ఏం సింధు, ఎస్ అక్షర, కోళ్ల సహస్ర, బి హర్షిత, డి మహాలక్ష్మి , ఎం శివ సాయి, ఎం జేమ్స్ 8 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి సెలెక్ట్ అయినట్లు ఆయన తెలిపారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకి విద్యార్థులు పాల్గొననున్నారు. కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని, విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పడుతాయని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో పీఈటీలు అక్షయ్ , తిరుపతి, ఆశిక్ , రేఖ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### జగిత్యాల ఆడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) గా

# బాధ్యతలు స్వీకరించిన రాజా గౌడ్



**జగిత్యాల, సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా ఆడిషినల్ కలెక్టర్(లోకల్ బాడీ)గా బాధ్యతలు స్వీకరించిన రాజా గౌడ్ ను జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ సంఘం కలిసి పుష్ప గుచ్ఛము అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రావు, ధూస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు అర్చన కుమారి, జి పి ఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం పెట్రోల్ డబ్బాతో రైతు నిరసన





**కోనరావుపేట: సెప్టెంబర్.12(ప్రజాజ్యోతి)** నెల రోజుల నుండి తిరుగుతున్న ఒక్క యూరియా బస్తా దొరకడం లేదని నాకు యూరియా బస్తా ఇవ్వాలని ఓ రైతు పెట్రోల్ డబ్బాతో నిరసనకు దిగాడు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సింగిల్ విండో గోదాంలో శుక్రవారం యూరియా బస్తాలు పంపిణీ చేస్తుండగా పల్లిమక్త గ్రామానికి చెందిన జిన్న దుర్గయ్య అనే రైతు పెట్రోల్ డబ్బాతో గోదాం వద్దకు వచ్చి నిరసనకు దిగాడు. క్యూ లైన్లో ఉండగానే తనకు యూరియా బస్తా ఇవ్వాలని లేదంటే పెట్రోల్ పోసుకుంటానని, తనకు ఆరోగ్యం సరిగా లేదని నెల రోజులుగా చూస్తున్న ఒక బస్తా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేయడంతో పక్కనే ఉన్న రైతులు పెట్రోల్ డబ్బాను లాక్కున్నారు. ఇంతకుముందు రెండుసార్లు యూరియా పంపిణీ చేసిన క్యూ లైన్ లో ఆధార్ కార్డు పాస్ బుక్ పెట్టిన యూరియా లభించలేదని వాపోయాడు. యూరియా బస్తాలు ఇవ్వాలని నిరసన చేయడంతో సిబ్బంది దుర్గయ్య కు రెండు యూరియా బస్తాలు ఇచ్చి పంపించారూ

## ఆలయంలో గంట చోరి

**కోనరావుపేట: సెప్టెంబర్.12(ప్రజా జ్యోతి)**



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో గంటను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న దుర్గమ్మ ఆలయంలో రోజు మాదిరిగానే గ్రామస్తులు దర్శనానికి వెళ్ళగానే గంట కనిపించకపోవడంతో ఆలయ కమిటీకి తెలిపారు. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు.గంటను దొంగిలించిన దుండగులను పట్టుకొని శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి):**



పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు రూ.12,16,500 లక్షల విలువ గల చేసే సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి, స్థానిక జెడ్పి హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను ప్రారంభించారు.అనంతరం దమ్మయ్యపేట గ్రామంలో వరాధరాయ చెరువును పరిశీలించి త్వరితగతిన పనులు చేపడతామన్నారు. అంగన్వాడీ నూతన భవనానికి భూమిపూజ చేసి వడ్డెర కులసంఘం భవనం ప్రారంభించారు.స్థానిక మహిళల కోరిక మేరకు బతుకమ్మ తెప్ప నిర్మాణం,హైమాస్ లైట్లను పండుగలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే రోజుల్లో దమ్మయ్యపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని,పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్,మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు చిలివేరి నారాయణ,పిడుగు ప్రభాకర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రారంభోత్సవలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల, టౌన్,సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)**



జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని వాక్సినేషన్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ . ప్రతి ఒక్కరికి వాక్సినేషన్ తప్పనిసరి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్,డిప్యూటీ శ్రీనివాస్,సుమన్ రావు ,సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సుమన్,డా.గీతిక, హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టివి సూర్యం, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీపతి, డాక్టర్ శ్రీకాంత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణ 12వ వార్డు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 20 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,11వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,డిఈ ఆనంద్,ఏఈ అనిల్,ధనుంజయ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఐటిఐ చదువుకోరు విద్యార్థులకు సదవకాశం

### ప్రవేశం ఆఖరి తేదీ సెప్టెంబర్ 30

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 12:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలు ,ప్రైవేట్ ఐటీఐలు , మైనారిటీ ఐటీఐలతోపాటు ఆధునిక సాంకేతికత కేంద్రాలలో (యాట్స్) సెప్టెంబర్ 2025 సెషన్ కు ఐటీఐ కోర్సులలో వాక్ ఇన్ ప్రవేశాలు ప్రారంభించబడ్డాయి.ప్రవేశాలకు అర్హతలు: 10వ తరగతి / 8వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు 01-08-2025 నాటికి కనీసం 14 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలి. గరిష్ట వయోపరిమితి లేదు.అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి.అభ్యర్థులు ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐటీఐ / యాట్సు వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉంది.**దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్: %శ్రీ్ప్లజూం://ఱ్‌.వశ్రీఖఅ-స్తుఖఖ.ప్రశీఙ.ఱఅ౧% ఆన్లైన్ దరఖాస్తు తేదీలు: 12-09-2025 నుండి 30-09-2025 వరకు దరఖాస్తు ఫీజు: రూ.100/- ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ తప్పనిసరిగా ఇవ్వాలి.దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మారితే సీటు రద్దయ్యే అవకాశం ఉంది.**ట్లు ఎలా కేటాయించబడతాయి:**రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి. ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది. గమనిక : దివ్యాంగులు, కమ్యూనిటీ / కుల ధృవీకరణ సర్టిఫికెట్ తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా జారిచేయబడినవై ఉండాలి. సందేహాలు లేదా స్పష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వం డీజీటీ, న్యూఢిల్లీ సూచనల ప్రకారం మార్పులు చేయబడవచ్చు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తగిన ధ్రువపత్రాలతో తొందరగా దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ పెద్దపల్లి నందు సంప్రదించండి.

# చేనేత వస్త్రాలపై జిఎస్టి ఎత్తివేయాలి

### తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో జడ్పీ తొలి జడ్పీ చైర్పర్సన్ నివాసంలో శుక్రవారం రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ జీఎస్టీ లో విప్లవత్మకమైన మార్పులు తెచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొత్త పనులతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తు, ధనవంతులకు దోచిపెడుతున్నారని అన్నారు .దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువమంది జీవనాధారంగా ఉన్న చేనేత దుస్తుల టెక్స్ టైల్ రంగంపై 12% నుంచి 18% జిఎస్టి వేయడం దారుణమని అన్నారు.చేనేత పై జిఎస్టి ఎత్తివేయాలని గత నెలలోనే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి లేఖ రాసారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నేతన్న ల సంక్షేమానికి కేసీఆర్ నేతృత్వంలో ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.చేనేత మిత్ర పథకంతో ముడి సరుకులకు 50 సబ్సిడీ ఇవ్వడంతో వేలాది మంది కార్మికుల కుటుంబాలకు భీమాలతో ధీమా ఇచ్చిందని అన్నారు.చేనేత వస్త్రాలపై 18 శాతం



జీఎస్టీ విధించి మేకిన్ ఇండియాకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు.చేనేత పై జిఎస్టి పెంపు ఆ రంగంపై ఆధారపడిన కార్మికుల జీవనోపాధికి దూరం చేయడం మే కాకుండా వారసత్వంగా వస్తున్న మన సంస్కృతిని మసకబార్చడమే అని అన్నారు.ఇప్పటికైనా కేంద్రం చేనేత పై జిఎస్టి వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వెంకటేశ్వర్ రావు చింతల గంగాధర్ అనురాధ ప్రణయ్ మనోజ్ తదితరులు ఉన్నారు.

# నేడు జగిత్యాల పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

### జగిత్యాల టౌన్ 1,2,3సెక్షన్ పరిధి లో మెంటేనేన్స్ దృష్ట్యా పవర్ కట్

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్12, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో 2025 సెప్టెంబర్13 రెండవ శనివారం ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు జగిత్యాల 33/11 కే వి టౌన్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్-1సెక్షన్ పరిధిలో రాంబజార్,పురాణిపేట,ఎల్ జి రామ్ లాడ్జి ఏరియా,అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ వెనుక సైడ్ ఏరియా, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అలాగే సెక్షన్ 2 పరిధిలోని విద్యానగర్ సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 2 సెక్షన్ పరిధిలో పాత బస్టాండ్,విద్యానగర్, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల రోడ్, రాజీవ్ చౌక్, ధర్మపురి బై పాస్ రోడ్, గాయత్రి దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం,విజయపురి, దయాల్ నగర్, బై పాస్ రోడ్, సీతారాం నగర్ కాలనీ,శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్‌వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా, గాలా గల ప్రాంతం, ఉస్మాన్‌పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా మరియు శివ వీధి ,పాత బస్టాండ్ ,అన్నపూర్ణచౌరస్తా,విద్యానగర్ ,మిషన్ కాంపౌండ్,బ్రాహ్మణ వాడ, సివిల్ ఆసుపత్రి,తహసిల్ చౌరస్తా,తిప్పన్నపేట్, గోపాల్రావుపేట, పెర్కపల్లి గ్రామాలలో విద్యుత్



సరఫరా నిలిపి వేయబడును అలాగే టౌన్ 3 సెక్షన్ పరిధిలోని 33/11కెవి హౌసింగ్ బోర్డు సబ్ స్టేషన్ నెల వారి మెంటేనెన్స్ కారణంగా అన్ని ఫీడర్లపై అనగా తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ,దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలా గడ్డ తులసి నగర్ , వాణినగర్ హౌసింగ్ బోర్డు ,ఎలుక బావి ఏరియాలో విద్యుత్ సరఫరా లో రేపు ఉదయం9:30 నుండి 11:30 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది.కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని కె.గంగారం జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ తెలిపారు.

# కుక్కలు బాబోయ్...

### - గుంపులుగా కుక్కల స్వైర విహారం... - బయటకు వెళ్లలేమంటున్నా గ్రామస్తులు... - పట్టించుకోని సంబంధిత అధికారులు....!

**రామడుగు,సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి)**

కుక్కలు బాబోయ్ అంటున్నా కూడా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో గత కొద్ది నెలలుగా కుక్కలు గుంపులుగా తిరిగి రోడ్డుపైన నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయని,దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.గ్రామంలో నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయని గతంలో సైతం పలువురుపై దాడి చేసిన సంఘటనను ఉన్నాయని అంటున్నారు.ముఖ్యంగా వ్యాపారస్తులను వ్యాపారం చేసుకోకుండా ముప్పు తిప్పలు పెడుతున్నాయని అంటున్నారు. అంతేకాకుండా రాత్రిళ్ళు ఒకే చోట గుంపుగా చేరి రోడ్డుపై వెళ్లే వాహనాలను వెంబడించడంతో పలు రోడ్డు ప్రమాదాలు కూడా జరిగిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు.మరి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

### రాస్తారోకో నిర్వహించిన రైతులు..మద్దతు తెలిపిన బిజెపి నాయకులు



**ఎండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల రైతులకు యూరియా కొరత తీర్చాలని రాజారాంపల్లి కూడలి వద్ద రైతులు శుక్రవారం మంచిర్యాల కరీంనగర్ రాష్ట్ర రహదారిపై బైటయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు బీజేపీ రాష్ట్ర కన్వీనర్ కొమ్ము రాంబాబు మండల అధ్యక్షులు రావు హన్మాంతరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము రాంబాబు, రావు హన్మాంతరావు మాట్లాడుతూ...గత మూడు నెలలుగా రైతులు యూరియా లేక నాన్న పాట్లు పడుతున్నారని ప్రభుత్వ పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. సకాలంలో యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని రైతులు ధ్వజమెత్తారు. ప్రాధమిక వ్యవసాయ కేంద్రలాల్లో యూరియా ఇస్తున్నామని ఒక్కవైపు అంటున్నారే తప్ప ఎవ్వరికి ఇస్తున్నారో తెలియటం లేదనీ, కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు, బస్తాలామీద బస్తాలు ఇస్తున్నారు తప్ప చిన్న సానక్కారు రైతులకు అందడం లేదని పేర్కొన్నారు. నాలుగు ఎకరాలు వున్న రైతుకు ఒక్క బస్తా రెండు బస్తాలు తుతుమంత్రాంగ ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప సరిపడా బస్తాలు ఇవ్వడం లేదని రైతులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఆగ్రో ఫార్టిలైజర్ దుకాణలా వద్ద అడుగుతే మా కస్టమర్లకె సరిపోతున్నాయని, ప్రాథమిక కేంద్రల వద్ద అడుగుతే మా రైతులకే లేవని సమాధానం చెప్తున్నారని మండిపడ్డారు. సకాలంలో యూరియా ఇవ్వకపోతే సామాన్య రైతుల పరిస్థితి ఏంటని రైతులు వ్యవసాయం చేసుకోవడమా లేక ఆత్మహత్యలు చేసుకోవడమా అని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందని రైతులు వారి వ్యవసాయ పనులు విడచి మందు బస్తాలా కొరకు సద్దులు పట్టుకొని లైన్లో చెప్పులు టిఫిన్ గిన్నెలను వరుసలో పెట్టి పోద్దు పోయేదాకా ఉంటున్న భస్తాలు మాత్రం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియా పంపించినా బస్తాలు ఎక్కడికి పోతున్నాయని అధికారులను అడిగితే గత పంటకు 450 టన్నులు ఇస్తే ఇప్పుడు 750టన్నులు పంపిణి జరుగుతుందని పొంతన లేని సమాధానం ఇస్తున్నారని అన్నారు. బేషరుతుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించాలని భాజపా పార్టీ తరుపున డిమాండ్ చేశారు. సుమారు గంట పాటు రాస్తారోకో నిర్వహించగా సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై ఉమ సాగర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వచ్చి రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు గొపినేని గంగచలం, ప్రదాన కార్యదర్శులు రవి, కార్మిక శాఖ అధ్యక్షుడు శ్రీగిరి ఆనంద్, కిషాన్ మోర్చా అధ్యక్షుడు జిట్టవేని రమేష్, కిషాన్ మోర్చా ప్రదాన కార్యదర్శి జెల్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షుడు జక్కుల సాగర్, మామిడిపెల్లి రమేష్, కిరణ్, ప్రశాంత్ నారాయణ,నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగిని వేధింపుల కేసులో పెగడపల్లి తహసిల్దార్ రవీందర్ అరెస్ట్

**జగిత్యాల, టౌన్, సెప్టెంబర్12 (ప్రజా జ్యోతి)** జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగిని వేధింపులకు గురి చేసిన కేసులో పెగడపల్లి తహసిల్దార్ రవీందర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. పెగడపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తనతో కలిసి పనిచేసే ఓ మహిళా ఉద్యోగిని, తహసిల్దార్ లైంగికంగా వేధించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారని, దర్యాప్తు అనంతరం అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారని తెలిపారు.




## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో మాక్ ఎలక్షన్స్

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** గర్రెపల్లి మోడల్ స్కూల్లో శుక్రవారం నమూనా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో భారత ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పించడానికి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ కోసం విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య మరియు సాంఘీక శాస్ర ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, అనిల్,సంధ్యఉపాధ్యాయ,ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.




# శుష్క ప్రియాలు..శూన్య హస్తాలు..

- వరదా(హుజూరా) బాద్ పై రాజకీయాలు పరామర్శలకే పరిమితం .....
- పేరుకే పునరావస కేంద్రాలు...
- నాలాలపై అక్రమ నిర్మాణాలు... చోద్యం చూస్తున్న అధికారులు..



**హుజురాబాద్, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి :** జోరుగా కురిసిన వర్షాలకు వరదలలో కాలనీలు మునిగిపోతే ప్రజా ప్రతినిథులు.. రాజకీయ నాయకులు పరిగెత్తుకు వచ్చి ఆదుకునే ప్రయత్నాలు చేస్తారు. చేతనైన సాయం అక్కడికక్కడే అందిస్తారు... కానీ హుజూరాబాద్?లో మాత్రం వీరి తీరు విచిత్రంగా ఉంది...వరదలు వచ్చాయనగానే ఆరాంగా అక్కడికి చేరుకుంటారు. ఆయ్యో అంటూ వట్టి మాటలతో.. పరామర్శలపేరుతో రాజకీయం చేస్తారు. పార్టీలు వేరైనా అందరి తీరు ఒకేలా ఒకరి తరువాత ఒకరు కాలనీలో పర్యటన చేసి రాజకీయం చేసేద్దాం... వంతుల వారీగా పర్యటన చేసేద్దాం... ఇది హుజురాబాద్ నాయకుల పంథా..ఎన్నిసార్లు ఇటువంటి సమస్యలు వచ్చినా ముందస్తు చర్యలు శూన్యం..... ఇదే ఈ నాయకుల మంత్రం... రాజకీయాలకు కాదేది అనర్హం... అన్న పరిస్థితిలో ఉంది హుజురాబాద్ నాయకుల పరిస్థితి.



వరదలు, డ్రైనేజీ వ్యవస్థ పై గతంలో ఫిర్యాదుల అందిన చర్యలు చేపట్టడంలో శూన్యం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉంటుందా... హుజురాబాద్ ప్రజా ప్రతినిధులు, అధికారుల పనితీరుతో వర్షాలతో వరదలు వచ్చినప్పుడల్లా సామాన్యులు పరేషాన్? అవుతునే ఉన్నారు.

శుష్కప్రియలు... శూన్య హస్తాలు బ్రబ్రాజమానం భజగోవిందం అన్నట్లుగా ఉంది ఇక్కడ నాయకుల పరిస్థితి. వరదల్లో నష్టపోయిన ప్రజలకు సాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు కేవలం పరామర్శలకి పరిమితం కావడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వచ్చారు... చూశారు... వెళ్లారు... మా పరిస్థితి ఏంటి అంటూ వాపోతున్నారు. ఎవరికి చెప్పినా పట్టించుకోవటం లేదంటూ వారి వ్యధ మీడియా ఎదుట చెప్పుకుంటున్నారు. ప్రజా ప్రభుత్వంలో పాలన కరువై రాజకీయం రాజ్యమేలుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల బాధలను గుర్తించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**(హుజురా) వరద బాద్ రాజకీయాలు ఎలా...?**

గురువారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి హుజూరాబాద్? కాస్త వరదాబాద్?గా మారిపోయింది. వర్షానికి వరదల బీభత్సంలో చిక్కుకున్న ప్రజలపై సాయం చేయం చేయాల్సింది పోయి రాజకీయం చేయడం ఏంటని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లలోకి వరద నీరు చేరి నిత్యవసర సరుకులు తడిసి అన్నమో రామచంద్ర అనే పరిస్థితిలో ఉన్న బాధితులకు అప్పన్న "హస్తం" అందించాల్సిన ప్రజాప్రతినిదులు పరామర్శించి "చేతు"లు దులుపుకున్నారు. పేరుకే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వసతులు కల్పించకుండా వరద బాధితులను ఇబ్బందులకు గురి చేశారు.

**నాలాలపై అక్రమ నిర్మాణాలు**

మురుగు నీటితోపాటు వరద నీరు ఇళ్లలోకి చేరకుండా ఉండేందుకు ఏర్పాటుచేసిన నాలాలను కొంతమంది ధన, రాజకీయ పలుకుబడి వ్యక్తులు దర్జాగా కబ్జా చేసి ఇండ్లను నిర్మాణం చేస్తున్నారు. దీంతో చినుకు పడితే ఇళ్లలోకి వరద నీరు చేరుతుంది. నాలాలపై కట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవటంలో అదికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నా అధికారులు మాత్రం వాటి వైపు చూడటం లేదని ప్రజలు అంటున్నారు. తక్షణమే అదికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్? చేస్తున్నారు.

**- పరామర్శలకే పరిమితమైన అధికార, ప్రతిపక్ష నాయకులు**

**- ఎర్ర రంజిత్, గాంధీనగర్**



వరదల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాపై అధికార, ప్రతిపక్ష నాయకులు రాజకీయాలు చేస్తున్నారే తప్ప మా బాధలు పట్టించుకునే వారే లేరు. గతంలో చిన్నపాటి వర్షాలకే ఇండ్లలోకి నీరు చేరుతుందని అధికారులకు ఫిర్యాదు చేశారు చేశాం. కానీ ఆ ఫిర్యాదులపై అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని స్పందించడం లేదు. ఇప్పటికైనా స్పందించి మా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలి.

### నాలాలపై అక్రమ నిర్మాణాలు

**కోరపల్లి సురేష్, గాంధీనగర్**



మురికి కాలువలు, నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతోనే గాంధీ నగర్‌లో వరదలు ఇండ్లలోకి చేరుతున్నాయి. విద్యానగర్, గాంధీనగర్ కు చెందిన ప్రధాన మురికి (నాల) పై అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లే వరద నీరు నివాస గృహాల లోకి చేరుతుంది. అధికారులు స్పందించి నాలాలను కబ్జా చేసి నిర్మాణాలుచేపట్టిన వారిపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు కూల్చి వేయాలి.

# మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల, జిపి బిల్డింగ్స్ అమలు పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టం**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -12: 100 శాతం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల, జిపి బిల్డింగ్స్ అమలు పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూజిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బేస్మెంట్ స్థాయికి చేరుకున్న ఇండ్ల వివరాలు పోర్టల్ లో నమోదు చేసి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల జరిగేలా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. స్థానిక సంస్థల , గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ -2025 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**

**సన్నరకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు**

**ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -12: జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ బి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389, సాధారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు , టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్**

**రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్-12: రామగుండం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల పై క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్ ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరం పరిధిలో ఆర్ %ఱ%బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, డిపిఓ వీర బుచ్చయ్య, ఈఈ పి ఆర్ గిరీష్ బాబు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో మొదలుపెట్టి పూర్తి చేయండి

**విడుదలవారీగా ప్రతి సోమవారం లబ్ధిదారు అకౌంట్లో డబ్బులు జమ**

**ఎంపీడీవో దివ్యదర్శనరావు**

సుల్తానాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇల్లు సకాలంలో మొదలుపెట్టి పూర్తి చేయండి విడుదలవారీగా ప్రతి సోమవారం లబ్ధిదారు అకౌంట్లో డబ్బులు జమయితాయని ఎంపీడీవో దివ్య దర్శన్ రావు అన్నారు శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో తోపాటు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మేస్త్రి లు ఎక్కువగా ఇండ్లు గుత్తకు పట్టి పనిని ఆలస్యం చేయొద్దని ఇందిరమ్మ ఇల్లు 400 నుండి 600 చెదరపు అడుగులను మించకుండా పూర్తి చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇందిరమైన కమిటీ సభ్యులు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత సహకారంతో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందుతున్న సౌకర్యాలను, సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో రాణించి సొంత కాళ్లపై నిలబడాలని సూచించారు. పదిమందికి సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎలాంటి సహకారమైనా అందిస్తామని, పట్టుదలతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దాత మేడి నగేష్ ను అభినందించారు. పాఠశాలలకు పంపిణీ చేసిన గోడ గడియారాల్లో సూచించిన 12 అంశాలను తెలిపే విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, సెప్టెంబర్12 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మహిళ సంఘాలలో ఉన్న సంఘ



సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, ఎటువంటి షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని ఆయన సూచించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళలు ముందడుగు వేసి అభివృద్ధిని సాధించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. మహిళలు మీరు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు 20.00 లక్షలు, ఆది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్ తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సి. ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ ఫ్ ఆర్పి సరళ తో పాటు సమాఖ్య అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

## మతి జీవితం లేని ఇద్దరు మహిళలను అమ్మానాన్న ఆశ్రమానికి తరలింపు

### ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 12:** గత కొన్ని నెలలుగా పెద్దపల్లి, రామగుండం గవర్నమెంట్ హాస్పిటల్ లో ఇద్దరు మతి స్థిమితం లేని మహిళలు ఉంటున్నారని, ఆసుపత్రికి వచ్చిన ప్రజలను, హాస్పిటల్ యొక్క సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని హాస్పిటల్ సూపర్డెంట్ జిల్లా సంక్షేమ



శాఖ అధికారికి సమాచారం అందించడంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత శుక్రవారం రోజున మతిస్థిమితం లేని ఇరువురిని హైదరాబాద్ చౌటుప్పల్ లో గల అమ్మానాన్న ఆశ్రమానికి తరలించినట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సిపిఐ నేత చాడ

### అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్న చాడ

**చిగురుమామిడి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో జీడి వసంత,బోయిని లలితలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మీకు ఎల్లప్పుడు అండగా ఉంటుందిని అధర్య పడవద్దని చాడవెంకటరెడ్డి ధైర్యం చెప్పారు. అనంతరం రేకుల షెడ్డులో నివసిస్తున్న కుటుంబాలను చూసి చలించి పోయిన చాడ,వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని,చాడ వెంకటరెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చాడ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదలను గుర్తించి,ఎవరు పూరి గుడిసలల్లో జీవన కొనసాగిస్తున్నారో,ప్రభుత్వం సర్వే చేసి నిజమైన పెద వారికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయినీ వల్లా బాయ్ పటేల్,సీపీఐ గ్రామ శాఖమాజీఅధ్యక్షుడు తమ్మిసెట్టి రవీందర్,పరిశయ్య,వెకట్ రాజయ్య,ఏరుకొండ రమేష్,జీడి మహేందర్,జీడి సంకీర్తన,జీడి నగేష్ మంజుల, జీడి సాయికుమార్ అధ్యా,ఆకారపు రాజు సంధ్య,సాన్విక,వెలుపులు సంపత్ కవిత,అభిలాష్,నక్క కొమురయ్య లచ్చవ్వ,తదితరులు ఉన్నారు.

## పరిశ్రమల డీట్ సమీక్షా సమావేశం

### పరిశ్రమ శాఖ పనితీరు పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి, సెప్టెంబర్ -12:** యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశ్రమ శాఖ పనితీరుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని, ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని, అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని



కలెక్టర్ తెలిపారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలను మన యువత వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఈ అంశాన్ని జిల్లా ఉపాధి అధికారి ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, రోడ్డు రవాణా అధికారి రంగా రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -12:** స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు



జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 13వ తేదీన(నేడు) జాతీయ లోక్ అదాలత్

**కక్షిదారులు వినియోగించుకోవాలి**

**జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ నీరజ**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 12 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 13వ తేదీన శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ నున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో ఉదయం 10.30 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు వారి యొక్క సివిల్, క్రిమినల్ కేసులుపరిష్కరించుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ నీరజ పిలుపు నిచ్చారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్,12, (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరఫున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడి సేవలు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి):** నిపుణులు తయారుచేసిన సిలబస్ తో, శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రైవేటుకు ధీటుగా బోధిస్తున్నారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రామడుగు మండలం వెలిచాల గ్రామపంచాయతీ భవనంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతోందని అన్నారు.సృజనాత్మకతతో అంగన్వాడీ టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న విభిన్న కార్యక్రమాలతో ప్రైవేట్ పాఠశాలల నుంచి సైతం ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు వచ్చాయని, సుమారు 8 వేల అడ్మిషన్లు పెంచామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అంగన్వాడిలో బోధనకు వినియోగించే ఆట వస్తువులు, ప్రీస్కూల్ కిట్లతో నిర్వహించిన ప్రీస్కూల్ మేళా ఆకట్టుకుంది. చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, సిడిపిఓ నర్సింగారాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన నాయకులు



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమై వెరబెల్లి రఘునాథ్ తొలిసారిగా మాజీ ఎంపీ వెంకటేష్ నేత కలిసి మంచిర్యాల్ వెళు తుండగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో అంబెడ్కర్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికి శాలువలు మాలవాలలతోనన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజ్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ బీజేపీ సీనియర్ నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, ఎళ్లంకి రాజు, లంక శంకర్,రగుపతి రావ్, నగులమాల్యాల తిరుపతి, కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్,ఎగోలపు శ్రీనివాస్, చిట్టవేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్**




**జమ్మికుంట, సెప్టెంబర్12 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 15, 16 తేదీలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకి అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. కళాశాలలోని బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో మిగిలిన ఖాళీ సీట్లను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు.. విద్యార్థులు పదవ తరగతి మెమో, ఇంటర్ మెమో లతోపాటు టిసి, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, రెండు పాస్ ఫోటోలు తీసుకోని కళాశాలకు రాగలరని ఆయన తెలిపారు. కళాశాలలో అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని డీజిటల్ లైబ్రరీ,ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ లు, జిమ్ , ఎన్ ఎస్ ఎస్, విశాలమైన క్రీడా మైదానం వంటి మెరుగైన వసతులు ఉన్నాయన్నారు. దాతల సహకారంతో విద్యార్థులకు కళాశాలలో రోజు ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నమని అన్నారు.

# పెద్ద రాతుపల్లి మాజీ సర్పంచి తల్లి మృతి

**పరామర్శించిన మాజీ ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీపతి మొగిలయ్య గౌడ్ తల్లి మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ లు ఒరుగంటి కొమురయ్య గౌడ్ దేవేంద్రరావు మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం పోచాల సదానందం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**మండల విద్యాధికారి హేమలత**



**జమ్మికుంట, సెప్టెంబర్12( ప్రజాజ్యోతి ):** విద్యార్థులు చిన్నతనం నుండి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి హేమలత అన్నారు. జమ్మికుంట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు 3రోజులు ఉత్సాహంగా కొనసాగాయని తెలిపారు. శుక్రవారం ఎస్ జి ఎఫ్ క్రీడలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లని జిల్లా క్రీడలకు ఎంపిక చేసి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్య దయ, సెయింట్ థామస్,లోటస్ పాండ్, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, బాయ్స్ హై స్కూల్ , జడ్.పి.హెచ్.ఎస్ వావిలాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్ మొదటి స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, రెండో స్థానంలో సెయింట్ థామస్, అండర్ 17 వాలీబాల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మొదటి స్థానం, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 14, 17 ఖో ఖో లో మొదటి స్థానంలో సోషల్ వెల్ఫేర్, రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థులు నిలిచారు, అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో సెయింట్ థామస్, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 17 కబడ్డీ మొదటి స్థానంలో విద్యోదయ, రెండో స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కొరపల్లి నిలిచాయి.గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పిడి శ్రీనివాస్, ప్రేమలత, రేణుక, వివిధ పాఠశాల పీటీలు పాల్గొన్నారు..